ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 24.03.2024 సమయం: 1310 గంటలు

1.దేశం కోవిడ్ సంక్షోభం నుండి బయటపడేందుకు ప్రభుత్వం తీసుకున్న సమయానుకూల నిర్ణయాలు, ఆర్థిక సంస్కరణలు దోహదపడ్డాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.

2.ఫోన్ ట్యాంపింగ్ ఆరోపణలపై పోలీసులు అరెస్టైన భూపాలపల్లి అదనపు ఎస్పీ భుజంగరావు, మరో పోలీసు అధికారి తిరుపతన్నలకు న్యాయస్థానం 14 రోజులు రిమాండ్ విధించింది.

3. ఉల్లి ఎగుమతులను తదుపరి ఆదేశాలు జారీ అయ్యే వరకు నిషేధిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

4. రాష్ట్రంలో ఈ రోజు నుంచి ఐదు రోజుల పాటు ఎండలు పెరుగుతాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ విభాగం హెచ్చరించింది.

**NIRMALA SITHARAMAN**

-కొవిడ్ సంక్షోభం నుండి దేశం బయటపడేందుకు ప్రభుత్వం తీసుకున్న సమయానుకూల నిర్ణయాలు, ఆర్థిక సంస్కరణలు దోహదపడ్డాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఈ రోజు బెంగళూరులో జరిగిన థింకర్స్ ఫోరమ్ సమావేశంలో మంత్రి మాట్లాడారు. కొవిడ్ మహమ్మారి కాలంలో భారత్

పోషించిన పాత్రను అంతర్జాతీయ సమాజం గుర్తించిందని, చెబుతూ భారత్ వేగంగా అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించిదని అన్నారు. 2020 - 2022 మధ్య కాలంలో, అలాగే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థ సంక్షోభానికి ఎదుర్కొంటోందని ఆహారధాన్యాలు, ఇంధనం, ఎరువుల ధరలు పెరిగాయని, సంక్షోభ సమకాలంలో ఎన్నో దేశాలకు బాసటగా నిలిచిన అనేక దేశాలు కూడా రెండంకెల ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొంటున్నాయని చెప్పారు. , మార్కెట్ డిమాండ్ తగ్గి, వడ్డీ రేట్లు పెరిగి ఆర్థిక వ్యవస్థ మాంద్యం వైపు పయనిస్తుండగా, భారత్ పేదలకు ఆహారధాన్యాలను అందించి, MSMEలకు సహాయం అందించి, మహిళలు, వృద్ధులకు భరోసా కల్పించి, కోవిడ్ టీకాలను అందించిందని తెలిపారు., ఆర్థిక సంస్కరణలు చేపట్టడం ద్వారా, సులభతర వ్యాపారం మెరుగైందని తెలిపారు. దేశంలోని పారిశ్రామికవేత్తలు, రైతులు, యువత చేసిన ప్రయత్నాల కారణంగా ఆర్థిక వ్యవస్థ కోలుకుందని చెప్పారు.

--ఎన్.ఎస్.డి

**ఫోన్ ట్యాపింగ్ – రిమాండ్ :**

-ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై పోలీసులు అరెస్ట్ అయిన భూపాలపల్లి అదనపు ఎస్పీ భుజంగరావు, హైదరాబాద్ నగర భద్రత విభాగం అదనపు డిసిపి తిరుపతన్నలను ఈ రోజు న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. కొంపల్లిలో న్యాయమూర్తి నివాసంలో నిందితులను హాజరుపరచగా న్యాయమూర్తి వారికి 14 రోజుల రిమాండ్ విధించారు. ఇప్పటికే పోలీస్ కస్టడీలో ఉన్న సస్పెండ్ అయిన డి.ఎస్.పి. ప్రణీత్ రావును కూడా న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా, ఆయనను ఈ నెల

28 వరకు రిమాండ్ చేశారు. అనంతరం నిందితులను చంచల్ గూడ జైలుకు తరలించారు.

--ఎస్.డి.పి.

ఉల్లిఎగుమతులు

- ఉల్లి ఎగుమతులను తదుపరి ఆదేశాలు జారీ అయ్యే వరకు నిషేధిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఉల్లిపాయ ఎగుమతిపై నిషేధాన్ని కేంద్రం పొడిగించాలని ఉల్లిపాయలు, దేశీయ మార్కెట్లో అందుబాటులో ఉంచడం, పెరుగుతున్న ధరలను పెరుగుదలను నియంత్రించేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుంది.

--డెస్క్

బోయినపల్లి మండలం మన్వాడ వద్దగల రాజరాజేశ్వర జలాశయం

-మాధ్యమానేరు నుంచి నీటి విడుదల కొనసాగిస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. జలాశయం రివర్ స్లూయిస్ నుంచి దిగువన ఎల్ఎండి జలాశయానికి 1385 క్యూసెక్కులు, కుడి కాలువకు 550, ఎడమకాలువకు 10 క్యూసెక్కులు నీరు విడుదల చేసినట్లు తెలిపారు. జలాశయం పూర్తి సామర్థ్యం 27.5 టీఎంసీలు, 318 మీటర్ల కాగా..ప్రస్తుతం 9.69 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ప్రాజెక్టు అధికారులు వెల్లడించారు.

-*-రాజన్న సిరిసిల్ల

వేములవాడ కవాతు

- ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు, ప్రజలుధైర్యంగా,

స్వేచ్ఛగాఓటుహక్కువినియోగించుకునేందుకు వారిలో నమ్మకం, భరోసా, భద్రత కల్పించేందుకే, రాజన్న సిరిసిల్ల జిల్లాలో  కేంద్ర సాయుధ బలగాలు, జిల్లా పోలీస్ బలగాలతో కవాతులు నిర్వహిస్తున్నట్లు, రాజన్న సిరిసిల్ల జిల్లా  ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం తిప్పపూర్ బస్టాండ్ నుంచి రాజరాజేశ్వర స్వామి ఆలయం బద్దిపోచమ్మ, పోలీస్ స్టేషన్, తెలంగాణచౌక్, పాపన్నచౌక్ వరకు ఫ్లాగ్ మార్చ్  నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో ఎలాంటి భయాందోళనలకు తావులేదని తమ లక్ష్యమన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించినట్టు తెలిపారు.

-- పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా

కామారెడ్డి కావాతు

-రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కామారెడ్డి పట్టణంలో  స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు కవాతు నిర్వహించాయి. పట్టణంలోని పాత బస్టాండ్ నుంచి రైల్వే స్టేషన్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

--పీటీసీ, కామారెడ్డి

కరీంనగర్ –వినోద్

-పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ సప్తగిరి కాలనీలోని మానేరు వాకింగ్ ట్రాక్ పైన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బి.వినోద్ కుమార్ ప్రజలను కలుసుకున్నారు. ఆయన వెంట ఎమ్మెల్యే గంగుల కమలాకర్, నగర్ మేయర్

యాదగిరి సునీల్ రావు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షల మేరకు కరీంనగర్ ను అన్ని రంగాల్లో తాము అభివృద్ధి చేస్తామని అన్నారు. ఎమ్మెల్యే, ఎంపీలు బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారితే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని అన్నారు. తాను 2014-19 ఎంపీగా ఉన్నప్పుడు కరీంనగర్ అభివృద్ధిపై దృష్టి పెట్టి నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడండతో పాటు జాతీయ రహదారుల హాట్ గా మార్చామన్నారు. హైదరాబాద్ నుంచి సిద్దిపేట, సిరిసిల్ల-వేములవాడ మీదుగా రైల్వేలైన్ ను మంజూరు చేయించినట్టు తెలిపారు.

--పీటీసీ, కరీంనగర్

నల్లగొండ కేఏ పాల్

-నల్గొండ లోక్ సభ స్థానం నుంచి ప్రజాశాంతి పార్టీ పోటీ చేస్తుందని ఆ పార్టీనేత కేఏపాల్ ప్రకటించారు. నల్గొండ జిల్లా అభివృద్ధిపై కాంగ్రెస్, బీజేపీ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని ఆయన విమర్శించారు.

--పీటీసీ/నల్లగొండ

ఉష్ణోగ్రతలు

-. రాష్ట్రంలో ఈ రోజు నుంచి ఐదు రోజుల పాటు ఎండలు పెరుగుతాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ విభాగం హెచ్చరించింది. రానున్న ఐదు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు డిగ్రీల నుంచి మూడు డిగ్రీల మేరకు పెరగవచ్చునని సూచించింది. దక్షిణదిశ నుంచి తక్కువ ఎత్తులో వేడిగాలులు

వీస్తున్న కారణంగా ఉష్ణోగ్రతలు పెరుగుతాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.

--డెస్క్

అంతర్జాతీయ  క్షయ దినోత్సవం

...ఈరోజు అంతర్జాతీయ క్షయ వ్యాధినివారణా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.  క్షయ వ్యాధిపై అవగాహన, నివారణ చర్యలపై  ప్రజలకు ఈ సందర్భంగా అవగాహనకల్పిస్తారు. ఈసందర్భంగా  రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు  ఒక సందేశమిస్తూ, ఈ  వ్యాధి నివారణలో సవాళ్లు , వ్యాధి నివారణ చర్యలపై ప్రజలకు అవగాహనకల్పించాలని పిలుపునిచ్చారు. పొగాకు, ధూమపానం అలవాట్లకు దూరంగా ఉంటే క్షయ వ్యాధి కి దూరంగా ఉన్నట్టే అని పొగాకు నియంత్రణ అంతర్జాతీయ అవార్డు గ్రహీత, ఎం.రఘునందన్ సూచించారు.

--పి.ఐ.బి/ఎస్.డి.పి

హోలి నిర్మల్

-ప్రజలంతా సహజసిద్ధమైన రంగులతోనే హోలీ పండుగను జరుపుకోవాలని నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ పైజాన అహ్మద్ సూచించారు. కృత్రిమ రంగుల్ని వాడితే అనేక రకాల చర్మ సంబంధమైన వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో తయారుచేసిన సహజసిద్ధ రంగులు మోదుగుపూల పౌడర్ ను ఆయన అధికారులకు పంపిణీ చేశారు.

--పీటీసీ, నిర్మల్ జిల్లా

మట్టల ఆదివారం

- క్రైస్తవ సోదరులు ఈ రోజు మట్టల ఆదివారం-పామ్ సండేని రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకుంటున్నారు. రేపటి నుండి రానున్న  గుడ్ ఫ్రైడే వరకు  ప్రతి రోజు చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిస్తారు. గుడ్ ఫ్రైడే కు ముందు 40 రోజుల పాటు ఉపవాస ప్రార్ధనలు నిర్వహిస్తారు. దీనిని ప్రపంచవ్యాప్తంగా  క్రైస్తవులు ఆచరిస్తారు.

----ఎస్.డి.పి

వేములవాడ రూరల్ మండలం

-హన్మాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నేషనల్ అస్యూరెన్స్ స్టాండర్స్. (ఎన్క్వాస్) గుర్తింపు లభించింది. జనవరిలో ఎన్క్వాస్ బృందం ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించింది. ఓపీ, ఇన్పేషెంట్, జనరల్ వార్డు, లేబర్, ప్రసూతి, ఫార్మసీ గదులను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను చూసి వివరాలు నమోదు చేసుకున్నారు. 90 శాతం మార్కులు సాధించడంతో ఎన్క్వాస్ గుర్తింపు లభించింది.

--పీటీసీ, రాజన్న సిరిసిల్ల జిల్లా

తిరుమల సాలకట్ల బ్రహ్మోత్సవాలు

-తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి సాలకట్ల తెప్పోత్సవాలు ఈ రోజు వరకు జరగనున్నాయి. తెప్పోత్సవాలు చివరి రోజైన ఈ రోజు రాత్రి 7 నుంచి 8 గంటల

వరకు స్వామి, అమ్మవారు, ఏడుసార్లు తెప్పపై పుష్కరిణిలో విహరించి భక్తులకు దర్శనమిస్తారు.

--ప్రెస్ నోట్